ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -232 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 24 జూన్ 2025





# విజన్ 2047 లక్ష్యంగా పాలన

'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం
- మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన
- రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది
- జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నాం

**అమరావతి, జూన్ 23ఆంధ్ర ప్రగతి :** డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతాది 2లో...

# వైకాపా అరాచకాలను సహించేది లేదు

- గొంతులు కోస్తామంటే బెదిరిపోం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అధికారంలో లేకున్నా వైకాపాది అరాచకమే
- అభివృద్ధి లక్ష్యంగా కూటమి ఏడాది పాలన



**అమరావతి, జూన్ 23ఆంధ్ర ప్రగతి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకుండావుండివుంటే ఎపి అధోగతి పాలయ్యేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే ఇప్పుడూ చేస్తున్నారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. మిగతాది 2లో...

# నా పర్యటనకు ఆంక్షలెందుకు?

సింగయ్య మృతి వ్యవహారంపై తొలిసారిగా స్పందించిన జగన్

- చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారంటూ జగన్ ఫైర్
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లింపుకే కుట్రలు అంటూ ఆరోపణ
- మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచామని వెల్లడి
- మీ పర్యటనల్లో మరణిస్తే మీరేం చేశారు? అంటూ చంద్రబాబుకు సూటి ప్రశ్న







# రాజధానిలో మరో ఆరు సంస్థలకు భూకేటాయింపులు

మంత్రివర్గ ఉపసంఘం సమావేశం తర్వాత ప్రెస్ మీట్ లో మంత్రి నారాయణ

# బనకచర్లపై వెనక్కి తగ్గం

: మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

- గోదావరిలో ఒక్క చుక్క నీటిని వదులుకోం
- కేంద్రం వద్ద అవే వాదనలు వినిపిస్తాం
- రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు అన్ని చర్యలు
- కోర్టు తీర్పు ప్రకారం స్థానిక ఎన్నికలు
- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ట్రిపుల్‌ఆర్‌కు ఆమోదం
- తెలంగాణ సోర్స్డ్ పాలసీకి ఆమోదం
- క్రీడా రిజర్వేషన్లు, పారితోషికాలు పెంపు
- కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు
- కాళేశ్వరం కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన సమాచారం
- రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా విజయోత్సవాలు




# ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు




ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులు భేటీ

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎస్ శాంతికుమారి వాంగ్మూలం


హైదరాబాద్ **జూన్ 23ఆంధ్ర ప్రగతి :** తెలంగాణలో తీవ్ర కలకలం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తాజాగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ సీఎస్ శాంతి కుమారి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) రఘునందన్ రావులను విచారించారు. వారిద్దరి నుంచి కీలక సమాచారం రాబట్టి, వాంగ్మూలాలను నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిబంధనల ప్రకారం, ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) కింద ఎవరి ఫోన్‌నైనా ట్యాప్ చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ నుంచి అధికారిక అనుమతి తప్పనిసరి. దీంతో పాటుమిగతాది 2లో...



# అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

ఖతార్, ఇరాక్‌లోని యూఎస్ సైనిక స్థావరాలపై ఆరు క్షిపణులు..

- సమర్థంగా ఎదుర్కొన్న రక్షణ వ్యవస్థ
- గగనతలాన్ని మూసివేసిన ఖతార్.. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- అమెరికా మాపై ఎన్ని క్షిపణులు వేసిందో.. మేం కూడా అన్నే వేశాం: ఇరాన్
- ఖతార్‌కు ముందే సమాచారం.. ఇరాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడులు
- 15 జెట్లు, 6 ఎయిర్‌బేస్‌ల ధ్వంసం.. ఐఆర్‌జీసీ హెడ్‌క్వార్టర్స్‌పైనా క్షిపణులు



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# విజన్ 2047లక్ష్యంగా పాలన

(మొదటి పేజీ తరువాయి)

వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. 'మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని అన్నారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడించారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం. 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు. రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం అన్నారు. గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళు_న్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం' అని చంద్రబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ ప్రారంభించారు.



# ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు

**ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**
**సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులు భేటీ**



**అమరావతి,జూన్ 23ఆంధ్ర ప్రగతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఈ కీలక రంగానికి సంబంధించిన విధానంపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే ఐదేళ్లలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఒక సమగ్రమైన నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగం ఎంతో కీలకమని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేలా స్పష్టమైన కార్యాచరణతో, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా నూతన పాలసీ ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగంలో 23 సంస్థలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, వీటి ద్వారా ఇప్పటికే సుమారు 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వ్యూహాలను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్‌లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతన పాలసీ ముసాయిదాను త్వరితగతిన పూర్తిచేసి, ఆమోదం కోసం కేబినెట్ ముందు ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# వైకాపా అరాచకాలను సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

వైకాపాకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు. ప్రతిపక్ష హోదా దక్కని వైకాపా వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు. మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం' అని పవన్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తానని, 2019లో అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన చేసిందని తెలిపారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. 'వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు కూడా భయపడేవారు. ఆఖరికి చంద్రబాబును కూడా అనేక రకాలుగా వేధించారు. వైకాపా పాలన చూశాక ఏపీకి అసలు వెలుగు వస్తుందా? అని అనుకున్నా. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపించింది. కుటుంబ సభ్యులతో సహా మమ్మల్ని అనేక ఇబ్బందులు పెట్టారు.సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అందరం ముందుకొచ్చాం. మా పోరాటాన్ని ప్రజలు గుర్తించి మాకు అండగా నిలిచారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అండగా ఉన్నారు. కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిన పెడుతున్నారు. ఏడాది కాలంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టాం. వైకాపా ప్రభుత్వం ,ఎస్సీ, ఎస్టీ సబ్‌ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించింది. గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచాం. పల్లెపండగ ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ తెచ్చాం అన్నారు.

# బనకచర్లపై వెనక్కితగ్గం

హైదరాబాద్ **జూన్ 23ఆంధ్ర ప్రగతి :**
"గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో వెనక్కి తగ్గం. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి చుక్కను కూడా వదిలిపెట్టం. ఈ మేరకు జులై మొదటి వారంలో కేంద్రం వద్ద జరిగే చర్చల్లో బలమైన వాదనలు వినిపించాలి" అని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయిం చింది. అలాగే కాళేశ్వరం అవినీతిపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అడిగిన సమాచారాన్ని నిర్దేశిత గడువులోగా అందించేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మీడియాకు వివరించారు. గత బీఆర్ఎస్ సర్కార్ 2016లో అపెక్స్ కమిటీలో 400 టీఎంసీలను లిఫ్ట్ చేయడానికి ఏపీకి అనుమతి ఇచ్చిందనీ, వాస్తవాలను పక్కన పెట్టి బనకచర్ల బంకను తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రులు చెప్పారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్లాలని మంత్రివర్గం నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఈనెల 30లోపు కమిషన్‌కు మినిట్స్‌తో సహా పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ., మేర ట్రిబుల్ ఆర్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంగళవారం నాటికి రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందనీ, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని మంత్రులు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రులు తెలిపారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బనకచర్లపై చర్చలకు ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని ఆహ్వానించాలనే అంశం మంత్రివర్గంలో ప్రస్తావనకు రాలేదని సమాచారం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను నవంబర్ 9న ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు గతంలో రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశారనీ, ప్రస్తుతం ఆ కమిటీల స్థాయిలో చర్చలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే ప్రతి నెలా రెండు సార్లు మంత్రివర్గ సమావేశం జరపాలని తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత విజన్ 2047 కు అనుగుణంగా రాష్ట్రం ప్రభుత్వం తన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాలనీ, దానికోసం సలహా మండలి ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీని ఆవిష్కరించాలని నిర్ణయించారు. మహబూబ్‌నగర్‌లో బాసర ట్రిబుల్‌ఐటీ క్యాంపస్ ఏర్పాటు, హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు వివరించారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం ఆ రంగంలో ప్రముఖ వైద్యులు నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించాలని నిర్ణయించారు. సంగారెడ్డి జిల్లాలో రెండు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అప్‌గ్రేడ్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల అంశం కోర్టు పరిధిలో ఉందనీ, కోర్టు తీర్పు

# నా పర్యటనకు ఆంక్షలెందుకు?

**అమరావతి, జూన్ 23ఆంధ్ర ప్రగతి :**
పల్నాడు జిల్లా పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు తన తీరుతో రాజకీయాలను మరింత దిగజార్చారని ఆరోపిస్తూ, పలు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తన పర్యటనలపై ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని, కార్యకర్తలు తనను కలవకుండా ఎందుకు కట్టడి చేస్తున్నారని జగన్ ప్రశ్నించారు. "గతంలో మీరు గానీ, మీ మిత్రుడు పవన్ కల్యాణ్ గానీ పర్యటనలు చేసినప్పుడు మేమెప్పుడైనా ఇలాంటి ఆంక్షలు విధించామా?" అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడిగా పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లడం, రైతులు, ప్రజలకు సంఘీభావం తెలపడం తప్పా అని ప్రశ్నించారు.జడ్ ప్లస్ కేటగిరీ భద్రత అనేది మాజీ ముఖ్యమంత్రులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని తమకు నచ్చినప్పుడు ఉపసంహరించుకునే అధికారం ఏ ప్రభుత్వానికీ ఉండదని జగన్ స్పష్టం చేశారు. "మీకు మూడ్ వచ్చినప్పుడు భద్రత ఇస్తాం, లేనప్పుడు ఉపసంహరించుకుంటాం అనడానికి ఇది మీ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండదు. ఇది నాకైనా, మీకైనా వర్తించే ప్రోటోకాల్" అని స్పష్టం చేశారు. జడ్ ప్లస్ భద్రత కలిగిన మాజీ ముఖ్యమంత్రి పర్యటన గురించి ముందుగానే సమాచారం ఇచ్చిన తర్వాత, అందుకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని గుర్తుచేశారు.తన పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ఇచ్చినప్పటికీ, పైలట్ వాహనాలు, రోప్ పార్టీలు వంటి భద్రతా ఏర్పాట్లు ఎందుకు కొరవడ్డాయని జగన్ ప్రశ్నించారు. "జనం ఎక్కువగా ఉన్నప్పుడు, జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి వాహనం చుట్టూ రోప్ పార్టీ ఉండాల్సిన అవసరం లేదా? ఒకవేళ భద్రత కల్పించి ఉంటే, వాహనం కింద మనుషులు ఎలా పడగలుగుతారు? మీరు భద్రత కల్పించలేదన్నది నిజమా, లేక వాహనం కింద ఎవరూ పడలేదన్నది నిజమా?" అని ఆయన నిలదీశారు.జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ప్రభుత్వ డ్రైవర్‌ను కేటాయించడం కూడా ప్రోటోకాల్‌లో భాగమేనని జగన్ తెలిపారు. "మీరు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వకపోతే, ప్రభుత్వ అనుమతితో నా సొంత డబ్బుతో వాహనం కొనుక్కున్నాను. డ్రైవర్‌ను మీరే ఇచ్చారు. మరి మీ ప్రభుత్వ డ్రైవర్ నడుపుతున్న వాహనానికి, మీరు ఏర్పాటు చేయాల్సిన పైలట్, రోప్ పార్టీల భద్రతా ఏర్పాట్లకు మీదే కదా బాధ్యత?" అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరోజు ఎస్పీ ఇచ్చిన స్టేట్‌మెంట్ సంగతి ఏమిటని కూడా జగన్ ప్రస్తావించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఇటువంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. "గతంలో మీరు ఇచ్చిన హామీలు, బాండ్లు, మేనిఫెస్టోలోని అబద్ధాలు, మోసాలను నేను ప్రెస్ మీట్ పెట్టి బయటపెట్టాను. మీ పాలనా వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో మీరు చేస్తున్న భయంకర పాలన, రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి, ఖజానాకు జరుగుతున్న నష్టం, రైతులు, అక్కచెల్లెమ్మలు, పిల్లల బతుకులు అతలాకుతలం అవుతున్న తీరును ఎత్తిచూపితే, వాటికి సమాధానం చెప్పలేక, ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకతను, నాపై ఉన్న ప్రేమను చూసి తట్టుకోలేక, మీరు మరింత దిగజారి డైవర్షన్ రాజకీయాలు చేయడం హేయమైన చర్య" అని జగన్ విమర్శించారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని మారాలని హితవు పలికారు.సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు జరిగిన దురదృష్టకర ఘటన తన దృష్టికి వచ్చిందని జగన్ తెలిపారు. "వెంటనే మా పార్టీ ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి బాలసాని కిరణ్, మాజీ మంత్రి అంబటి రాంబాబుతో పాటు ఇతర నాయకులు ఆస్పత్రికి చేరుకున్నారని తెలిసింది. మరుసటి రోజు నేను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించాను. ఒక మనిషిని కోల్పోయిన కుటుంబానికి చేతనైనంత సహాయం చేయడం మా బాధ్యత. మరణించిన వ్యక్తి మమ్మల్ని అభిమానించే వ్యక్తి అయినప్పుడు ఆ బాధ్యత మరింత పెరుగుతుంది. ఇదే పర్యటనలో గుండెపోటుతో మరణించిన మరో అభిమాని విషయంలోనూ ఇలాగే స్పందించాం. అయినా మాపై విషప్రచారం చేస్తున్నారు. మానవత్వం, నైతికత గురించి మీరు పాఠాలు చెప్పడమే ఆశ్చర్యం" అని జగన్ అన్నారు."చంద్రబాబు గారూ, మీ పర్యటనలు, మీటింగులలో చనిపోయిన వారి విషయంలో మీరేం చేశారు? ఎంత చేశారు? మీరా మానవత్వం, నైతికత గురించి మాట్లాడేది? ఇప్పటికైనా మారండి!" అంటూ జగన్ తన ప్రశ్నలను ముగించారు.

# అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

**టెల్‌అవీవ్/టెహ్రాన్, జూన్ 23:** తమ అణు కేంద్రాలపై బీ2 బాంబర్లతో విరుచుకుపడ్డ అమెరికాపై ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇరాన్.. సోమవారం రాత్రి ప్రతీకార దాడులను ప్రారంభించింది. ఖతార్, ఇరాక్‌లోని అమెరికా బేస్‌లపై ఆరు క్షిపణులతో దాడులు జరిపింది. పశ్చిమాసియాలో అమెరికా మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలు వెనువెంటనే స్పందించి, ఇరాన్ దాడులను సమర్థంగా అడ్డుకున్నా.. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెనువెంటనే ఖతార్‌తోపాటు.. బహ్రెయిన్, కువైత్, ఇరాక్‌లోని గగనతల వ్యవస్థలను అమెరికా యాక్టివేట్ చేసింది. సైరన్లు మోగాయి. ఖతార్, కువైత్‌లు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఖతార్‌లోని అల్-ఉదైద్‌లో ఉన్న అమెరికా బేస్(గల్ఫ్‌లోనే అమెరికాకు చెందిన అతిపెద్ద ఎయిర్‌వేస్)ను తమ క్షిపణులు తాకినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించింది. తమ ఆపరేషన్‌కు 'ద బ్లెస్సింగ్ ఆఫ్ విక్టరీ'గా నామకరణం చేసినట్లు తెలిపింది. "ఇరాన్‌పై అమెరికా ఎన్ని బాంబులు వేసిందో.. అంతే సంఖ్యలో మేము అమెరికా బేస్‌లపై క్షిపణులను ప్రయోగించాం" అంటూ ఓ ప్రకటన చేసింది. ఈ దాడులపై ఖతార్‌కు ముందుగానే సమాచారం అందించామని వివరించింది.అయితే.. వైట్‌హౌస్ వర్గాలు తమ గగనతల రక్షణ వ్యవస్థలు ఇరాన్ క్షిపణులను సమర్థంగా ఎదుర్కొన్నట్లు తెలిపాయి. ఇరాన్ నుంచి మధ్య, దీర్ఘశ్రేణి క్షిపణులు వచ్చినట్లు నిర్ధారించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిచ్యువేషన్ రూమ్ నుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వివరించాయి. కాగా.. ఖతార్, ఇరాక్‌తోపాటు.. బహ్రెయిన్, కువైత్‌లోని అమెరికా బేస్‌లపైనా దాడులు జరిగినట్లు ఇరాన్, ఇజ్రాయెల్ మీడియాలు నివేదించాయి. ఇరాన్ దాడులపై ఖతార్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌కు తగిన గుణపాఠం చెబుతామని ప్రకటించింది. ఈ దాడులను సౌదీ అరేబియా ఖండించింది. కాగా.. దోహాలోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. వీలైనంతగా ఇళ్లలోనే ఉండాలని సూచించింది. ఖతార్‌లోని భారతీయ రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. ఫోర్డో అణుకేంద్రానికి దారితీసే మార్గాలను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) ధ్వంసం చేసింది. రాజకీయ ఖైదీలు, విదేశీయులను నిర్బంధించే టెహ్రాన్‌లోని ఎవిన్ జైలును ఇజ్రాయెల్ డ్రోన్లు బద్ధలు కొట్టగా.. అందులో బందీలుగా ఉన్న వారికి స్వేచ్ఛను ప్రసాదించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ తన ప్రతీకారదాడులను కొనసాగించగా.. టెల్‌అవీవ్ శివార్లలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అటు ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి రష్యా అధినేత పుతిన్‌తో భేటీ అయ్యారు.

# ,ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎస్ శాంతికుమారి వాంగ్మూలం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ విభాగం (డాట్) నుంచి కూడా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ట్యాప్ చేయాలనుకుంటున్న ఫోన్ నెంబర్ల జాబితాను ముందుగా ఒక రివ్యూ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కమిటీ ఆమోదం తెలిపిన తర్వాతే అనుమతి కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని రాష్ట్ర ప్రత్యేక నిఘా విభాగం (ఎస్ఐబీ) సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసేందుకు రివ్యూ కమిటీకి ప్రతిపాదించినట్లు సమాచారం. అప్పట్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శాంతి కుమారి, ఆ జాబితాను టెలికం అనుమతుల నిమిత్తం డాట్‌కు పంపారని సిట్ దర్యాప్తులో వెల్లడైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం.!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:** సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.

## యేసు కృపా మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దైవ సేవకుల సదస్సుకు ప్రత్యేక ఆహ్వానం.

### -చైర్మన్ అందనం ఏసన్న.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:** యేసు కృపా మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 24వ తేదీ జేకే ఫంక్షన్ హాల్ నందు సేవకుల సదస్సును నిర్వహిస్తున్నట్లు చైర్మన్ బ్రదర్ వందనం ఏసన్న పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా దైవ సేవకులను చైతన్యపరిచి సమాజంలో విధి విధానాలను నేర్పించేందుకు నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల దైవ సేవకులు పెద్దలు సువార్తికులు దైవ సేవకుల సదస్సులో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ ఈ దైవ సేవకుల సమావేశానికి వక్తలుగా మండపేట ప్రాంతం నుండి ధర్మవీర్ పాల్ మరియు దైవజనురాలు సిస్టర్ ధర్మవీర్ పాల్ పాల్గొని వాక్య సందేశం అందిస్తారని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా బైబిల్ మిషన్ ఏవో బందెల రాజు ఈ సదస్సుకు హాజరవుతారని నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క దైవజనులు సేవకులు ప్రేమతో పాల్గొన్నారు. ఈ దైవ సేవకుల సమావేశం 24 వ తేదీన జేకే ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటల ప్రారంభించబడుతుందని యేసు కృపా మినిస్ట్రీస్ ట్రస్ట్ అందనం ఏసన్న తెలిపారు.

## శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

### బిసామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 23:** జూన్ 23 న పోలియో వ్యాక్సిన్ కనుగోన్న శాస్త్రవేత్త శ్రీ జోనస్ ఎడ్వర్డ్ సాల్క్ వర్ధంతి మరియు రసాయన శాస్త్రవేత్త యలవర్తి నాయుడమ్మ వర్ధంతి సందర్భంగా,డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో శాస్త్రవేత్త శ్రీ జోనస్ ఎడ్వర్డ్ సాల్క్ వర్ధంతి మరియు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రసాయన శాస్త్రవేత్త చర్మ పరిశోధనలలో విశేష కృషి చేసిన మేధావి యలవర్తి నాయుడమ్మ వర్ధంతి సందర్బంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.శ్రీ జోనస్ ఎడ్వర్డ్ సాల్క్ 1914 అక్టోబరు 28 జన్మించారు. ఈయన అమెరికన్ వైద్య పరిశోధకుడు మరియు వైరస్ అధ్యయనవేత్త. ఇతను మొట్టమొదటి సమర్ధవంతమైన క్రియాశూన్య పోలియో వైరస్ టీకాను కనుగొని అభివృద్ధిపరచాడు. న్యూయార్క్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ లో చదువుతున్నప్పుడు సాల్క్ తన మొదటి నుండి పరిశోధనల వైపు మొగ్గు చూపేవారు. ఆయన వైద్య పరిశోధన వైపు వెళ్లాలనుకున్నాడు. చివరి వరకు పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. జోనస్ ఎడ్వర్డ్ సాల్క్1995 జూన్ 23 మరణించారు. భయంకరమైన పోలియో మహమ్మారికి వ్యాక్సిన్ కనుక్కొని ప్రపంచ వ్యాప్తంగా పోలియోని తరిమికొట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి మంచి ప్రయోగాలు చేసి దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## ఆర్ ఎస్ పి జండా పేదలకు అండ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:** ప్రజా సమస్యలపై నిత్యం ముందుంటామని ఆర్ ఎస్ పి నంద్యాల జిల్లా కన్వీనర్ సుబ్బరాయుడు తెలిపారు ఆర్ ఎస్ పి చేరిన వివిధ ప్రజా సంఘాల లీడర్స్ కోయిలకుంట్ల సంజామల నాయకులతో సమావేశం నిర్వహించి ఆర్ ఎస్ పి పార్టీలోకి చేర్పించి కండువా వేసి ఆహ్వానించడం జరిగిందని నంద్యాల జిల్లా కన్వీనర్ అప్పు పోగు సుబ్బరాయుడు ఓ కన్వీనర్ సుబ్బయ్య తెలిపారు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు కోయిలకుంట్ల కన్వీనర్ గా అబ్రహం కో కన్వీనర్ గా లచ్చిందేవి ఓబులమ్మను ఎన్నుకోవడం జరిగింది. మరి కొంతమందిని కమిటీ నెంబర్లుగా మమత హుస్సేన్ అమ్మ సారక్క అన్నమ్మ ను ఎన్నుకోవడం జరిగింది పై నాయకులు మాట్లాడుతూ.. ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా సాగుభూములు ఇవ్వాలని ఇవ్వాలని అదేవిధంగా ఒంటరి మహిళలకు ఏ శరత్ లేకుండా పింఛన్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఉపాధి పనిలో పని చేస్తున్న వ్యవసాయ కూలీలకు తక్షణమే కూలీలు వేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ఆర్.పి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# సిఅర్ పి భవానిపై దాడి చేసిన సిఓ లక్ష్మికుమారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

**సిఆర్పి లతో అదనపు పనులు చేయించరాదు.**

**- పని భారం తగ్గించాలి. అధికారుల, రాజకీయ వేధింపులు ఆపాలి. సీఐటీయూ డిమాండ్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:** ఆర్పి భవాని పైన దురుసుగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన, ఆర్ పి షేక్ రహమతు బీ ను 30 వేలు ఇవ్వాలని లేకుంటే విధులనుంచి తొలగిస్తానని బెదిరించిన సి ఓ లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకోవాలని, సి అర్ పి ల పై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని అదనపు పనులు చేయించరాదని పనిచేసే ట్యాబ్ లను ఫైవ్ జీ సిమ్ తో ఇవ్వాలని అధికారుల రాజకీయ వేధింపులను ఆపాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో డిఆర్ఓ రాము నాయక్ గారికి ఏ.పీ. మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, యూనియన్ అధ్యక్షురాలు సుజాత, హైమావతి లతోపాటు ఆర్పీలు ప్రసన్న కుమారి, సులోచన, సత్యవతి, సువర్ణ, మాధవి, జ్యోతి, అరుణ,పుష్పలత, రహమత్ బి,భవాని, అనిత, మహేశ్వరి తో పాటు 80 మంది సిఆర్పిలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత లు మాట్లాడుతూ 15వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆర్పి షేక్ రహమత్ బీ ని సి. ఓ లక్ష్మి కుమారి 30000 రూపాయలు ఇవ్వాలని ఇవ్వకుంటే ఆర్పి గా నిన్ను తొలగిస్తానని, ఎంత పని చేసినా 0% చూపిస్తానని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎవరు ఏమి చేయలేరు. నీ శాలరీ కూడా రాకుండా నేను ఆపుతాను అని సి.ఓ లక్ష్మీ కుమారి బెదిరించడం జరిగింది. ఆ తర్వాత ఈ విషయమై ఆర్పి లలో చర్చ జరుగుతుండగా 28వ వార్డులో విధులు నిర్వహిస్తున్న భవాని అందరికీ తెలియజేసిందని మాట్లాడిందని ఆఫీసు దగ్గరికి వచ్చిన సందర్భంలో గొంతు పట్టుకుని మెడకు చున్నిని చుట్టి లాగి చెప్పలేని పదజాలంతో తిడుతూ వెంట్రుకలు పట్టుకుని చెంప మీద కొట్టడం జరిగింది. ఆ తర్వాత చేతివేలు ను విరవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ ఘటనల వలన ఆర్పీలలో భయం నెలకొంది. కావున ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే సి.ఓ లక్ష్మీకుమారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తర్వాత విధులను బహిష్కరించి నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికైనా సి ఓ లక్ష్మి కుమారి పై వెంటనే చర్యలు తీసుకొని సీఆర్పీలలో ఉన్న భయాన్ని పోగొట్టేలా చూడాలని కోరారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టాలి.

**-ప్రతి పేదవానికి ఇళ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టి పథకాన్ని సక్రమంగా ఉపయోగించాలని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు నివాస యుగమైన ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాధాకృష్ణ.అధ్యక్షతన నంద్యాల పట్టణంలోని నూనెపల్లి ఫ్లైఓవర్ దగ్గర నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ధర్నా నిర్వహించారు.

ధర్నా అనంతరం. డిఆర్ఓ రామ్ నాయక్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ 2011వ సంవత్సరం నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలో నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి వ్యవసాయ కూలీలు సరే నాకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

దశాబ్దాలుగా పేద ప్రజలకు సరైన తిండి పెట్టండి అని లేదా ఉపాధిని కల్పించాలని చేసిన పోరాటాల ఫలితమే ఈనాటి జాతీయ ఉపాధి హామీ పథకం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం (యూపీఏ 1) అధికారంలో ఉన్నప్పుడు అనేక ప్రజా పోరాటాల ఫలితంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయఉపాధి హామీ పథకం తీసుకువచ్చింది అన్నారు. 2014 ఎలక్షన్ల కన్నా ముందు నరేంద్ర మోడీ పేద ప్రజల ఉపాధి కోసం కృషి చేస్తానని చెప్పి దాదాపు 30 కోట్ల జాబ్ కార్డు దారులు ఉండగా వారికోసం బడ్జెట్లో 80 వేల కోట్లు కేటాయించాల్సింది ఉండగా ప్రస్తుతం 26 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ కొత్త కొత్త నిబంధనల పేరుతో ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో అవినీతి జరుగుతుందనే దానికి ఉదాహరణ జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో జరిగిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకంలో అవినీతిని ఏ విధంగా చేయాలో చర్చించుకోవడం దారుణం అని ఈ విషయంపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పెండింగ్ బిల్లులు జనవరి నెల నుండి బకాయిలు ఉన్నాయన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి ఉపాధి కార్మికులకు వారి అకౌంట్లో జమ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని రైతుల భూములలో పని చేసే విధంగా మార్చాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కూలీలకు రోజుకు 700 రూపాయలకు వేతనాన్ని పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ జాతీయ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టంగా మారిందంటే అందుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితమే అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కేవలం పలికి వందనం పథకాన్ని మాత్రమే అమలు చేసి మిగిలిన పథకాల గురించి పట్టించుకోవడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెండ్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఆక్రమణలో ఉన్న రస్తా పోరంబోకు ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని భూములు లేని పేద ప్రజలకు పంచాలన్నారు. అలాగే గోస్పాడు మండలం శ్రీనివాసపురం గ్రామంలో 2009వ సంవత్సరంలో ఇచ్చిన ఇంటి పట్టాలకు రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి నారాయణ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, సిపిఐ ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, మహానంది మండల సిపిఐ నాయకుడు ఆర్ సామేలు, మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ఏ ఐ టి యు సి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, రాజేశ్వరయ్య బుక్కాపురం భాష లక్ష్మమ్మ రమాబాయి సులోచన మాబ్బి రహమత్ బి . తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం, మైనార్టీ లకు కూటమి ప్రభుత్వంలోనే ప్రాధాన్యత.

**-బనగానపల్లెలో మొహర్రం పండుగకు రూ. 10 లక్షలు నిధులు కేటాయింపు.**

**-మొహర్రం పండుగకు నిధులు కేటాయింపుపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హర్షం.**

**-కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 23:** బనగానపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరుల పవిత్ర పండుగ మొహర్రంను నిర్వహించుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రూ. 10 లక్షలు కేటాయించడం పట్ల రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఇస్లాం సాంప్రదాయం ప్రకారం ముస్లిం సోదరుల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని ఆస్థానంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో మొహర్రంను నిర్వహించుకునేందుకు వీలుగా ఈ నిధులు కేటాయించడం జరిగిందన్నారు.. స్థానికంగా తమ అభ్యర్థన మేరకు జిల్లా మైనార్టీ శాఖ నుంచి రూ. 10 లక్షలు కేటాయించేందుకు వీలు కల్పించినందుకు స్థానిక ముస్లిం మైనార్టీ సోదరుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి, సహచర మంత్రివర్యులు %ఢ% ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్ గారికి ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సోదరుల సంక్షేమం - అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వికసిత్ భారత్ తోనే దేశ అభివృద్ధి.!

## దేశ ప్రజలకోసం గ్రామస్థాయిలో అభివృద్ధి.

- 8500 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి ధ్యేయం.
- డోన్ లో వికసిత భారత్ సంకల్ప యాత్ర.
- భారీ కారు,బైక్ ర్యాలీ.
- బిజెపి పార్టీలో భారీ చేరికలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:**
దేశ ప్రజలకోసం గ్రామస్థాయిలో అభివృద్ధి చేసేందుకు వికసిత్ భారత్ తో దేశ అభివృద్ధి చెందుతుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు,కాపు రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు.నంద్యాల జిల్లా పరిధిలోని డోన్ పట్టణంలో పార్టీ ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కు కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణంలోకి వారు చేరుకోవడంతో బిజెపి కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.భారీ సంఖ్యలో కార్లు,బైకుల్లో ర్యాలీ నిర్వహించారు.డోన్ పట్టణంలో కానీ విని ఎరుగని విధంగా పూల వర్షం కురిపిస్తూ ర్యాలీ ముందుకు సాగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామ స్థాయిలో అభివృద్ధి జరుగుతూనే భారత దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ప్రధాని మోదీ గ్రామ స్థాయిలో అభివృద్ధి చేయడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారని అన్నారు.ఆదివాసులు,గిరిజన వాసులు అభివృద్ధిలోకి తీసుకొని రావాలనే లక్ష్యంతో దేశంలోని 24 రాష్ట్రాలు,68 జిల్లాలు,8500 గ్రామ పంచాయతీల్లో మొదట వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారని పేర్కొన్నారు.మోదీ ప్రభుత్వం ఏర్పాటై 11 ఏళ్లు పూర్తికావడంతో జరిగిన సంక్షేమం ప్రజలకు తెలిసే విధంగా అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు తెలియకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు.గ్రామ స్థాయిలో అవగాహన కల్పిస్తూ పథకాలు వివరిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామస్థాయిలో ప్రజల సూచనలు సలహాలు తీసుకొని ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తున్నామని పేర్కొన్నారు.వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం వరకు ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతుందని అన్నారు.విశాఖ పట్నంలో జరిగిన యోగా డే ప్రధాని నరేంద్ర మోదీ కి ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు.యోగా తో సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం అవుతుందని అన్నారు.వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి ధ్యేయంగా బీజేపీ ప్రభుత్వం సాగుతుందని అన్నారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి పార్టీలో చేరారు.అనంతరం జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,కాపు రామచంద్రా రెడ్డి లను ఘనంగా సన్మానించారు.వీరికి ప్రధాని మోదీ చిత్ర పటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్,చల్లా దామోదర్ రెడ్డి,ఎస్.వి.రమణ,హేమ సుందర్ రెడ్డి,నిమ్మకాయల సుధాకర్,లింగన్న,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.









# నంద్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:** నంద్యాల జిల్లా వాసవి క్లబ్ 209 ఎ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న డాన్ టు డస్క్ కార్యక్రమాన్ని నంద్యాలలో కూడా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా పరిధిలో ఉన్న వివిధ వాసవి క్లబ్బులు పలు సేవా కార్యక్రమాలను చేయడం జరిగినది. మహానంది మరియు ఓంకారం అన్న సత్రాలలో భక్తుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీల వితరణ, చిన్మయ స్కూలు శారదా విద్యాపీఠం పాఠశాలలో పిల్లలకు నోటు పుస్తకాల వితరణ, రైతులకు సన్మాన కార్యక్రమం మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం, చెప్పులు కుట్టే వారికి గొడుగులు పంపిణీ, ఏఎన్ఎం లకు సన్మానం మరియు చిన్నపిల్లలలో వైకల్యం గుర్తించే పుస్తకాల పంపిణీ, గోశాలలో గో సేవా కార్యక్రమం మరియు ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల వనిత వాసవి క్లబ్, నంద్యాల నందనం వాసవి క్లబ్, నంద్యాల ఫ్యామిలీస్ వెంకటాచలం వాసవి క్లబ్, బేతంచర్ల వనితా క్లబ్, బేతంచెర్ల వాసవి క్లబ్, మహానంది ఫ్యామిలీస్ వాసవి క్లబ్, మహదేవపురం వాసవి క్లబ్ అధ్యక్షులు సెక్రటరీ, ట్రెజరర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ మొగులూరు వెంకట రామ సుధాకర్ రావు, వాసవి క్లబ్ 209 ఏ వైస్ గవర్నర్ కుప్పం సత్యనారాయణ గారు, నంద్యాల వాసవి క్లబ్ 209 ఎ జిల్లా గవర్నర్ సుబ్బరామయ్య గారు, రీజినల్ చైర్ పర్సన్ నాగ శైలజ, జోనల్ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలను చేసిన వాసవి క్లబ్ సభ్యులను పలువురు అభినందించారు.

# బదిలీపై వెళ్తున్న సమాచార శాఖ డిఐపిఆర్ఓ మల్లికార్జుకు ఘనంగా వీడ్కోలు.

**సేవలు సంతృప్తి నిచ్చాయి. - డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 23:** నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డిపిఆర్ఓగా మరియు ఇన్చార్జి డిఐపిఆర్ఓగా సమర్థవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన జే.మల్లికార్జునయ్యకు నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సోమవారం కలెక్టరేట్లోని ఆ శాఖ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఇఫ్తాకర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. డిపిఆర్ఓ ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచార శాఖకు అటు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని, అలాగే శాఖలోని ఉన్నతాధికారుల మన్ననలు కూడా అందుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య మాట్లాడుతూ.. నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానన్నారు. ప్రతీఒక్కరి సహకారం వల్లే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే ఎవరికైనా గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా శాఖాపరంగా తన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, మీడియా మిత్రులు ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి.

**-పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు సేకరించండి. -పిజిఆర్ఎస్ కు 325 దరఖాస్తులు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 23:**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి డి. రాము నాయక్ జిల్లా అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి డి. రాము నాయక్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను సూచించారు. అదే రీతిలో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ ఏ లోగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న పరిష్కరించిన ఫిర్యాదుదారుల అభిప్రాయ సేకరణ కూడ త్వరితగత్తిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ అయిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్డీవోలు తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి ఆధార్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు



పెండింగులో ఉన్న మన మిత్రకు సంబంధించిన నమోదు కూడా పూర్తి చేయాలని సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 325 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన తాటికొండ బుగ్గరాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:** నంద్యాల టౌన్ ఎస్బిఐ రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీ ఏర్పడి దాదాపుగా 5 సంవత్సరాలు అయినది అయ్యితే అక్కడ దాదాపుగా100 కుటుంబాలకు పైగా జనాభా ఉన్నారు అయ్యితే ఆ కాలనీ మున్సిపాలిటి పరిధిలో ఉంది కానీ ఆ కాలనీ వాసులకి మున్సిపాలిటీ నుంచి వచ్చే ప్రయోజనాలు ఏమి లేకుండా పోయాయి.ఎందుకనగా ఆ కాలనీ వాసులకి మ్యాపింగ్ లేకపోవడం వలన కాలనీ వాసులకి ఎలాంటి గుర్తింపు లేకుండా పోయింది గత వైసిపి ప్రభుత్వంలో ఆఫీస్ ల చుట్టు తిరిగిన కానీ వారిని పట్టించుకునే పాపాన పోలేదు అని కాలనీ వాసులు వాపోయ్యారు.అయ్యితే కాలనీ వాసులు సదరు విషయాన్ని 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు గారికి తెలియపరచగా వారు వెంటనే స్పందించి రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి.ఫయాజ్ ఆదేశాలతో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ని కలిసి వారికి ఒక అర్జీ వినతి పత్రంఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించి 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ అడ్మిన్ కు తెలియపరచగా త్వరలోనే మ్యాపింగ్ ప్రక్రియ మొదలు పెట్టి అన్ని కుటుంబాలకు మ్యాపింగ్ చేసి పూర్తి చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఎస్బీవై స్మార్ట్ సిటీ కాలనీ ప్రజలు ఫరూక్ కు ఫిరోజ్ అన్న కు ఫయాజ్ అన్న కు కృతజ్ఞతలు తెలుపుకుంటు హర్షం వ్యక్తం చేశారు.

# భావితరాలకు స్ఫూర్తి ఒలంపిక్ జ్యోతి

**- ఒలింపిక్ పరుగు లో పాల్గొన్న 2500 మంది క్రీడాకారులు.**

**- విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన మాజీ మంత్రి కె యి ప్రభాకర్,డీఈఓ శామ్యూల్ పాల్.**

**కర్నూలుజూన్ 23ఆంధ్ర ప్రగతి**
ఒలంపిక్స్ ఇచ్చిన స్ఫూర్తితో భావితరాలకు క్రీడల పట్ల చైతన్యం తెచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని కర్నూలు ఒలంపిక్ సంఘం చైర్మన్,మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.సోమవారం కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా ఒలంపిక్ రన్ వేడుకలను నిర్వహించారు. ముందుగా పాత నగరంలోని ఓల్డ్ టౌన్ నందు ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆధ్వర్యంలో పరుగును ప్రారంభించారు.రెండవ కేంద్రమైన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, నిర్వహణ కార్యదర్శి పి సునిల్ కుమార్ , జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు.మూడవ కూడలి అయిన ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డి.ఎస్.పి మెహబూబ్ భాష పరుగును ప్రారంభించారు. నాలుగవ ప్రాంతమైన



బిర్లా గేట్ వద్ద ఉన్న కాన ఖజానా వద్ద జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, పి.ఈ.టి ల అధ్యక్షుడు జోసఫ్ లక్ష్మయ్య లు పరుగు ప్రారంభించారు. ఐదవ కూడలి అయిన చిన్నమ్మ సర్కిల్ వద్ద క్రీడా సంఘాల ప్రతినిధులు వేటరన్ సంఘం కార్యాదర్శి రవికుమార్, ఈశ్వర్ నాయుడు ల ఆధ్వర్యంలో పరుగున ప్రారంభించారు. అన్ని ప్రాంతాల్లో ప్రారంభమైన పరుగు రాజ్ విహార్ చేరుకొని అక్కడ సమూహంగా ఏర్పడి క్రీడా జ్యోతులతో అతిథులు కర్నూల్ ఔట్ డోర్ స్టేడియం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడా చైతన్యం నింపేందుకు గత 15 సంవత్సరాలకు కర్నూల్ నగరంలో రాజకీయాలకు అతీతంగా ఒలంపిక్ పరుగును నిర్వహిస్తున్నామన్నారు.
చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పరుగులో పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు.. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షుడు దీప్తి , కన్వీనర్ యాని ప్రతాప్, కర్నూల్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, బాక్సింగ్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ స్కేటింగ్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉషా శ్రీనివాసులు, పిఈటి లు సత్య, లోకేష్, శ్యామ్, ఆరిఫ్, జిల్లా తెక్వండొ సభ్యులు వీరేశ్ బాబు, శివ, విజయ డైరీ మేనేజర్, జిల అవోపా సభ్యులు, సాయి స్పోర్ట్స్ సెంటర్ క్రీడాకారులు, పలువురు పి ఈ టి లు క్రీడ సంఘాల ప్రతినిధులు క్రీడకారులు క్రీడాభిమానులు, పాల్గొని ఒలింపిక్ పెరుగును జయప్రదం చేశారు ,

### జూన్ 28 వ తేదీ ది గెలివిస్ విద్యాలయ పాఠశాల లో

# నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు.

**-15 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో.**

**-రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28 వ తేదీ శనివారం ఉదయం 9 గంటల కు ది గెలివిస్ విద్యాలయ పాఠశాల లో నంద్యాల జిల్లా స్థాయి 15 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ డైరెక్టర్ , గెలివి వెంకటేశ్వర విద్యాలయ కరస్పాండెంట్ గెలివి వశిష్ట ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జూలై నెల 12, 13 వ తేదీల్లో వైజాగ్ లో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు.
ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# అఖండగోదావరికి 26న శంకుస్థాపన

**టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**



**అమరావతి,గుడివాడ మెయిల్, జూన్ 23:** : కూటమి ప్రభుత్వం నేపథ్యంలో జూన్ 26న అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. చిరకాల వాంఛగా ఉన్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తాజాగా ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈనెల 26న అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షకావత్, ఎంపీ పురంధేశ్వరి పాల్గొన్నారని అయన తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. 127 సంవత్సరాల రాజమండ్రి హ్యావ్ లాక్ వంతెన పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. 97 కోట్ల 44 లక్షల రూపాయల అంచనాలతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు సిద్ధం కానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ ఏడాది ఏపీలో టూరిజం అభివృద్ధి 375 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. ఇకపోతే అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా రాజమహేంద్రవరం నగరం, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త రానున్నాయి. రాష్టాన్ని మరింత పర్యాటక ఆంధప్రదేశ్ గా తీర్చిదిద్దే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ నిధులు స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం ద్వారా మంజూరయ్యాయి. ఈ రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు వంటి ఇతర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు శరవేగంగా జరగనున్నాయి. రాబోయే పుష్కరాల లోపే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగనుంది.
-----ద

# డబ్బుంది కదాని బలప్రదర్శనలా

**సింగయ్య మృతికి జగనే కారణం -పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు**

**తిరుపతి,గుడివాడ మెయిల్, జూన్ 23:** పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఏటూకూరు బైపాస్ వద్ద చీలి సింగయ్య మృతికి ముమ్మాటికీ జగన్ నిర్లక్ష్యమే కారణమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. చేసిన తప్పిదానికి క్షమాపణ చెప్పకుండా ఫేక్ వీడియో అని మభ్యపెట్టడం దారుణమని అన్నారు. తిరుపతిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ వ్యవహారశైలిపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మానవత్వం ఉంటే రూ.5 కోట్లో, రూ.10 కోట్లో పరిహారం ఇచ్చి క్షమించమని అడగాలి గానీ, ఐదేళ్లు నిద్రపోయి.. ఇప్పుడు ప్రజా సమస్యలంటూ బయల్దేరడం విడ్డూరంగా ఉందన్నారు. 'జగన్‌వి బలప్రదర్శన, జన సమీకరణ కార్యక్రమాలు తప్ప.. ప్రజల కోసం కాదు. డబ్బుంది, బలముందని జగన్ నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జనసమీకరణాలకు అనుమతులు ఇవ్వొద్దని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఘటన జరిగిన సమయంలో కారులో ఉన్న వారందర్నీ విచారణకు పిలవాలి. కారు కింద ఓ మనిషి పడిపోయాడని కనీస స్పృహ లేదు. కారులో ఉన్న వాళ్లు అలాగే ముందుకు వెళ్లడం దారుణం. తప్పు జరిగితే ఒప్పుకోకుండా ఫేక్ అంటూ సమర్థించుకుంటారా? జగన్ సైడ్ బోర్డ్ మీద నిలబడి జనాలకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయన పర్యటనకు అనుమతి ఇచ్చింది దాదాపు 5 వాహనాలకే. కానీ, 50 వాహనాల్లో వెళ్లి, సైడ్ బోర్డుపై నిలబడి షేక్ హ్యాండ్ ఇస్తారా? ఇది జగన్ తప్పు కాదా? జగన్‌కి మానవత్వం అనే పదానికి అర్థం తెలియదు. మానవత్వం ఉంటే సింగయ్యను ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్లలేదు. ఆ కుటుంబాన్ని ఇప్పటి వరకు ఎందుకు పరామర్శించలేదు? ఆ కుటుంబానికి జగన్ కనీసం రూ.10 కోట్లు పరిహారం ఇవ్వాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

# వైసిపివి దిగజారుడు రాజకీయాలు


**జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత**

**అమరావతి,జూన్ 23ఆంధ్ర ప్రగతి :** వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారని హోంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ది తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారన్ని ÷ర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జగన్‌కు ఇంకా సీఎం కుర్చీలో కూర్చోవాలనే దురాశ ఉందని చెప్పారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని.. చనిపోయింది తమ పార్టీ కార్యకర్తేగా అని కొంతమంది నేతలు అంటున్నారని తెలిపారు.

### ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి కావలసిన

# విత్తనాలు ఎరువులు రుణాలు వెంటనే ఇవ్వాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:**
ఖరీఫ్ సీజన్లో రైతాంగ ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నంద్యాల కలెక్టర్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది .అనంతరం డిఆర్ఓ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నాకు అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ అధ్యక్షత వహించారు.ఈ ధర్నా ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నరసింహులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 15 రోజులు అవుతున్న విత్తనాలు .ఎరువులు. రుణాలు సకాలంలో ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు .ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతుల కష్టాలు తీరడం లేదు రైతులు ఏ పంట పండించిన గిట్టుబాటు ధర కల్పించలేదు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకు కనీసం దరకంటే 300 రూపాయలు తక్కువగా చెల్లించిందని రైతులు వాపోతున్నారు.ప్రతి సంవత్సరం రైతుకు ప్రాథమిక పెట్టు బడి కింద 20,000 ఇస్తామన్నారు నేటికి అమలు చేయలే దు ఇన్ ఫుట్ సబ్సిడీలు చెల్లించలేదు. ఉచిత బీమా పథకాన్ని ఎత్తివేశారు జిల్లాలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రైతుల పంటలకు ధర లభించడం కోసం మూడు వేల కోట్ల ధరల స్త్రీ రీ కరణ నిధిని ఏర్పాటు చేస్తామన్న మాట గాలికి ఎగిరిపోయింది. రాష్ట్రంలో 32 లక్షల మంది కవులు రైతులు ఉన్నారు వారికి గుర్తింపు కార్డులు రుణార్వత కార్డులు ఇస్తామన్న హామీ నీటి మూట గానే మిగిలిపోయింది అన్నారు.ఎటువంటి హామీ లేకుండా కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని ఆర్బీఐ సూచించిన ఏ బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదు .మిడుతూరు మండలంలోని అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు వెంటనే నిధులు విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికంగా పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు . యువకులం 1200 కిలోమీటర్లు రాయి సందర్భంగా నారా లోకేష్ 22 వేల ఎకరాలకు సాగునీరు 60 వేల మందికి త్రాగునీరు అందించే మిడుతూరు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు.7 వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలి 2005లో ఆనాటి కేంద్రం ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది ప్రపంచ బ్యాంకు సూచన మేరకు గత దశాబ్దాల కాలంగా కేంద్ర ప్రభుత్వం నిధుల్లో కోత విధిస్తుందన్నారు .కావున వారికి 200 రోజులు పని కల్పించాలి. రోజు 600 రూపాయలు చెల్లించాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలాలు ఇవ్వాలి .ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి రైతు కూలీల సమస్యల కొరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం గోపాల్ .జిల్లా కోశాధికారి ఎన్ రమణయ్యశెట్టి ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు పి మజీద్ మియా ఐ ఎఫ్ టి యు జిల్లాకార్యదర్శి కే అరుణ్. కుమార్ జిల్లా కోశాధికారి చౌడప్ప పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి రాంబాబు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆర్ శివ అబ్దుల్ సత్తార్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం నయవంచనపై యువత పోరు..!

**భారీ ఎత్తున పాల్గొని నిరసన గళం విప్పిన నిరుద్యోగులు, విద్యార్థులు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 23:**
అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యుతను నయవంచన చేసిందని ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారిని నిరుద్యోగ యువతకు ప్రతి నెల నిరుద్యోగ బృతిగా 3వేలు అలాగే ఖాళీగా ఉన్న 20లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నంద్యాలలో వైఎస్సార్సీపీ యువజన మరియు విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఉదయానంద రెసిడెన్సి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వ నయవంచనపై యువత నిరసన గళం విప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని డా.వైఎస్సార్ సెంటినరీ హాల్ నందు సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాధుల పరిష్కార వేదికలో డీఆర్ది రామునాయక్ కు యువజన విభాగం నేతలు, మహిళా నేతలు, విద్యార్థి విభాగం నేతలు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గడ్డం నాగేశ్వరరెడ్డి, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధురిగౌడ్, , రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు శ్వేతారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డా. దాల్మిల్ అమీర్ బాష, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి, మాజీ రాష్ట్ర యువజన విభాగం అద్యక్షుడు పి.పి. మధుసూధన్ రెడ్డి, నంద్యాల జిల్లా సెక్రెటరీ సుమంత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, మాజీనీటి సంఘం అధ్యక్షుడు శ్రీరాములు , వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం శివ నాగి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అబ్దుల్లా ,రియాజ్, శ్రీనివాసులు, రాకేష్, ప్రకాష్ రెడ్డి, నాయక్ వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విజయ్ చౌదరి, యువజన విభాగం అధ్యక్షులు పేరం కిషోర్ రెడ్డి, రాజ వర్ధన్, విజయ్ చౌదరి ఇస్వతుల్లా, మల్లికార్జునెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి మురళీధర్ రెడ్డి దిలీప్, తదితర నాయకులు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అయ్యిందని అయినా నాడు యువగళం పాదయాత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు మంత్రి నారాలోకేష్ నిరుద్యోగ యువతకు ప్రతి నెల 3వేల నిరుద్యోగ బృతి ఇస్తానని, అలాగే రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలను నేటికి అమలు చేయలేదని అన్నారు. యువతను నయవంచన చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా యువతకు నిరుద్యోగ బృతి అలాగే ఉద్యోగాలను భర్తీ చేయాలని, విద్యార్థులకు బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

### పెళ్లయిన నెలకే ప్రియుడితో కలిసి

# భర్తను చంపించిన భార్య..!

**తల్లీ, కూతురు ఇద్దరితో అక్రమ సంబంధం పెట్టుకున్న బ్యాంకు ఉద్యోగి.**

**పెళ్లయిన తరువాత ప్రియుడితో 2000 ఫోన్ కాల్స్ మాట్లాడిన యువతి.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా జూన్ 23:**
జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన తేజేశ్వర్(32) ప్రైవేటు సర్వేయర్‌గా పని చేస్తున్నాడు.
తేజేశ్వర్‌కు ఏపీలోని కర్నూలుకు చెందిన ఐశ్వర్యకు ఈ ఏడాది ఫిబ్రవరి 13న వివాహం నిశ్చయం చేసిన కుటుంబసభ్యులు,పెళ్లికి ఐదు రోజులు ముందు ఐశ్వర్య కనిపించకుండా పోయింది. కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకుకు చెందిన ఉద్యోగితో ఆమెకు సంబంధం ఉందని, ఐశ్వర్య అతడి వద్దకే వెళ్లిపోయిందని అంతా అనుకున్నారు. అయితే, ఫిబ్రవరి 16న ఇంటికి తిరిగొచ్చిన ఐశ్వర్య. తేజేశ్వర్‌తో ఫోన్లో మాట్లాడింది. తాను ఎవరితోనూ ప్రేమలో లేనని, కట్నం ఇవ్వడానికి అమ్మ పడుతున్న ఇబ్బందిని చూసి తట్టుకోలేక స్నేహితురాలి ఇంటికి వెళ్లిపోయానని చెప్పింది
నువ్వంటే నాకు చాలా ఇష్టం.. అంటూ విలపించింది. దీంతో ఐశ్వర్యను నమ్మిన తేజేశ్వర్ ఆమెను పెళ్లాడేందుకు అంగీకరించాడుతల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా ఒప్పించి మే 18న ఐశ్వర్యను పెళ్లి చేసుకోగా.. ఐశ్వర్య భర్తను పట్టించుకోకుండా నిత్యం ఫోన్లో మాట్లాడుతుండడంతో పెళ్లయిన రెండో రోజు నుంచే ఇరువురి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17న తేజేశ్వర్ అదృశ్యమవ్వగా.. అతడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.గాలింపులో భాగంగా ఏపీలోని పాణ్యం పోలీసులకు తేజేశ్వర్ మృతదేహం దొరికింది. తేజేశ్వర్ కుటుంబసభ్యులు ఐశ్వర్యపై అనుమానం వ్యక్తం చేయగా... ఐశ్వర్య, ఆమె తల్లి సుజాతను పోలీసులు విచారించగా విస్తుపోయే విషయాలు బయటికొచ్చాయి.ఐశ్వర్య తల్లి సుజాత కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకులో స్వీపర్‌గా పని చేస్తుంది. అదే బ్యాంకుకు చెందిన సదరు ఉద్యోగితో ఆమెకు వివాహేతర సంబంధం ఉందని తెలిసింది. సదరు ఉద్యోగి క్రమంగా ఐశ్వర్యతోనూ సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. తేజేశ్వర్‌ను పెళ్లాడిన తర్వాత ఐశ్వర్య సదరు బ్యాంకు ఉద్యోగితో 2,000 సార్లు ఫోన్ మాట్లాడినట్టు పోలీసులు కాల్ డేటాలో గుర్తించారు. ఈ క్రమంలో తమ సంబంధానికి అడ్డుగా ఉన్న తేజేశ్వర్ అడ్డు తొలిగిస్తే అతని ఆస్తి తమ సొంతం అవుతుందని హత్యకు పథకం పన్నినట్లు సమాచారం,తేజేశ్వర్‌ను హత్య చేయించేందుకు ఆ బ్యాంకు ఉద్యోగి కొందరికి సుపారీ ఇవ్వడమే కాక తన డ్రైవరు వారి వెంట పంపినట్టు తెలిసింది. ముందస్తు పథకం ప్రకారం.. కొంతమంది వ్యక్తులు జూన్ 17న తేజేశ్వర్ ను కలిసి. తాము 10 ఎకరాల పొలం కొంటున్నామని, దాన్ని సర్వే చేయాలని చెప్పి గద్వాలలో కారు ఎక్కించుకుని తీసుకెళ్లారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రాజధానిలో మరో ఆరు సంస్థలకు భూకేటాయింపులు

**మంత్రివర్గ ఉపసంఘం సమావేశం తర్వాత ప్రెస్ మీట్ లో మంత్రి నారాయణ**





**అమరావతి, జూన్ 23ఆంధ్ర ప్రగతి :**
గత ప్రభుత్వ నిర్వాకం,మూడు రాజధానుల దెబ్బకు అమరావతి అంటే కొన్ని సంస్థలు భయపడి వెళ్లిపోయాయన్నారు మంత్రి నారాయణ.గతంలో భూకేటాయింపులు చేసిన సంస్థలు ఇప్పుడు సరిగా స్పందించడం లేదన్నారు%ొ%తాజాగా అమరావతిలో కొత్తగా 10 సంస్థలకు భూకేటాయింపులు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందన్నారు%ొ%మొత్తం నాలుగు సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయగా,కొత్తగా ఆరు సంస్థలకు సబ్ కమిటీ కేటాయింపులు చేసింది..అయితే గతంలో కేటాయించిన రెండు సంస్థలకు భూముల కేటాయింపులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది%ొ%సచివాలయంలో జరిగిన భూకేటాయింపుల మంత్రివర్గ ఉపసంఘం సమావేశానికి మంత్రులు నారాయణ,టీజీ భరత్ హాజరయ్యారు%ొ%మంత్రులు పయ్యావుల కేశవ్,దుర్గేష్ లు ఆన్ లైన్ ద్వారా హాజరయ్యారు.సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాకు వివరాలు వెల్లడించారు.రాజధాని భూకేటాయింపుల సబ్ కమిటీ 18వ సమావేశం జరిగింది%ొ%మొత్తం 16 అంశాలకు గాను 12 అంశాలకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది%ొ%వీటిలో 2014-19 మధ్య కాలంలో భూములు కేటాయించిన పలు సంస్థలకు తిరిగి కేటాయింపుల్లో మార్పులు చేస్తూ సబ్ కమిటీ ఆమోదం తెలిపింది%ొ%.సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్%ొ%సీబీఐకు రెండు ఎకరాలు అలాగే జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు రెండు ఎకరాలు,స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు,ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు కేటాయింపులను కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ చెప్పారు%ొ%ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపాం..అలాగే 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపులను రద్దు చేశాం. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్ బత్తి సంస్థకు చేసిన కేటాయింపులు రద్దు చేస్తూ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఈరోజు కొత్తగా మరో ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేసినట్లు మంత్రి చెప్పారు%ొ% ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు రెండు ఎకరాలు,ఏపీ గ్రామీణ బ్యాంక్ రెండు ఎకరాలు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు,ఇంటిలిజెన్స్ బ్యూరో (%ూ×దీ%) కి 0.5 ఎకరాలు,బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి 0.5 ఎకరాలు,బీజేపీ కార్యాలయానికి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం%ొ%2014-19 మధ్య కాలంలో 130 సంస్థలకు 1270 ఎకరాలు కేటాయించగా గత ప్రభుత్వ నిర్వాకం,మూడు ముక్కలాటతో పలు సంస్థలు భయపడి వెనక్కి వెళ్లిపోయాయి%ొ%ఆయా సంస్థలతో సంప్రదింపులు జరిపి తిరిగి కేటాయింపుల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాంఇప్పటివరకూ 64 సంస్థలకు 884 ఎకరాలు కేటాయించగా ఈరోజు మరో పది సంస్థలకు కేటాయింపులు పూర్తి చేసామన్నారు మంత్రి నారాయణభూకేటాయింపులు చేసిన సంస్థలు వీలైనంత త్వరగా నిర్మాణాలు ప్రారంభిస్తాయన్నారు%ొ%అమరావతిలో ఇప్పటికే పదివేలకు పైగా కార్మికులు పుల్లో నిమగ్నమయ్యారన్నారు%ొ%వర్షాలు తగ్గుముఖం పట్టేనాటికి మొత్తం 20వేల మంది కార్మికులతో పనులు శరవేగంగా కొనసాగుతాయని మంత్రి నారాయణ స్పష్టం చేసారు.

# ఇంద్రకీలాద్రిపై పలు మార్పులు

**పార్కింగ్ ఏర్పాట్లపై మాస్టర్ ప్లాన్ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**విజయవాడ,జూన్ 23ఆంధ్ర ప్రగతి :**
ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో కొన్ని మార్పులు చేపట్టబోతున్నామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. అందుకు సంబంధించిన అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా కలిసి సమిష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తుల పార్కింగ్ ఏర్పాట్లపై 2047 నాటికి మాస్టర్ ప్లాన్ ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.భక్తులకు హోల్డింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. అన్న వితరణలో పూర్తి క్వాలిటీ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే ప్రసాదాలు పూర్తి స్థాయి క్వాలిటీతో ఉండాలని నిర్ణయించామన్నారు. అదే విధంగా ఇంద్రకీలాద్రిపై చెట్లను పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వివరించారు. భక్తులు సేద తీరేందుకు ప్రత్యేకంగా బల్లలు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కేశ ఖండనశాలలను ఏర్పాటును సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎండోమెంట్ కమిషనర్



హాజరవుతారన్నారు. ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని.. వాటిపై అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఆలయానికి చెందిన కొన్ని స్థలాలు వివాదాల్లో ఉన్నాయని వివరించారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినవి కాగా.. మరికొన్ని ఇరిగేషన్ శాఖకు సంబంధించినవని సోదాహరణగా తెలిపారు. వీటిపై జూన్ 28వ తేదీన జరగనున్న సమావేశంలో సమగ్రంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. మాస్టర్ ఎ÷-లాన్ రాగానే అభివృద్ధి పనులు మరింత త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. దసరా నవరాత్రులు అనంతరం కృష్ణ పుష్కరాలు నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

**చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి - ఇంకొల్లు లో డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో లోకేశ్**

**బాపట్ల,జూన్ 23ఆంధ్ర ప్రగతి :**
నాణ్యమైన విద్య, ఉపాధి కల్పించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలని కోరారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తేనే మార్పు సాధ్యమని వ్యాఖ్యానించారు. సోమవారం బాపట్ల జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఇంకొల్లు వద్ద డీవీఆర్ సైనిక్ స్కూల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడారు. గురువులు దేవుడితో సమానమని.. అందరిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తల్లులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పహల్గామ్‌లో అన్యాయంగా భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ టెర్రరిస్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. సైనికులను జాగ్రత్తగా చూసుకుని వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మనకు పరీక్షలు పెట్టే దేవుడే.. వాటిని జయించే శక్తిని కూడా ఇస్తారని చెప్పుకొచ్చారు. తెలుగుదేశం 20 సంవత్సరాల పాటు మంగళగిరిలో గెలవలేదని అన్నారు. తాను కూడా మంగళగిరిలో మొదటిసారి పోటీ చేసి ఓడిపోయానని... ఆ తర్వాత ఐదేళ్లు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిచానని గుర్తుచేశారు. తాను ఓడిపోయినప్పుడు ఎందరో హేళన చేశారని..



కానీ తాను బాధపడలేదు... గెలిచి చూపించానని ఉద్ఘాటించారు. ఎవరూ నిరుత్సాహపడొద్దు.. విజయం సాధించి చూపించాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలను తీసుకువచ్చిందని నారా లోకేశ్ అన్నారు. ఇంకొల్లులోని గంగవరం రహదారిలోని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు నిర్మించిన డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లోకేశ్ ప్రారంభించారు. విలువలతో కూడిన విద్యను అందించడం కోసమే ఈ సైనిక్ స్కూల్ ప్రారంభించినట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు దేశభక్తిని అలవరుచుకోవాలని సూచించారు. 'ఏపీకి పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు పెట్టుబడులు తీసుకువస్తున్నారు. రాబోయే కాలంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావశాలు కల్పిస్తాం. అన్ని రంగాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు సాంబశివరావు, ఎంఎం కొండయ్య యాదవ్, నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- **ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల**
- **నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు**
- **డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్,జూన్ 23ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- **ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి**

**హైదరాబాద్,జూన్ 23ఆంధ్ర ప్రగతి :** ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.


# మద్యం స్కాంలో మోహిత్‌రెడ్డికి నోటీసులు



**అమరావతి, జూన్ 23ఆంధ్ర ప్రగతి :** మద్యం స్కాం కేసు దర్యాప్తులో సిట్ మరో ముందడుగు వేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉండి ప్రస్తుతం జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు మోహిత్‌రెడ్డికి నోటీసులు జారీచేసింది. బుధవారం విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేందుకు మద్యం ముడుపుల సొమ్మును రూ.వందల కోట్లలో వైసీపీ నాయకత్వం తమ అభ్యర్థులకు అందజేసినట్లు దర్యాప్తు బృందం ఆధారాలు సేకరించింది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన 43 మంది అసెంబ్లీ అభ్యర్థులు, నలుగురు లోక్‌సభ అభ్యర్థులకు చెవిరెడ్డి ద్వారా పంపిణీ చేయడానికి ఆ డబ్బును తుడా అధికారిక వాహనాల్లో తరలించినట్లు సిట్ పలు టోల్‌గేట్లలో సీసీ ఫుటేజీ సంపాదించింది. ఇదే సమయంలో తుడా వాహనాలు పరిధి దాటి వెళ్లలేదని అధికారిక లాగ్ బుక్‌లో నమోదైంది. రెండింటినీ పరిశీలించిన దర్యాప్తు అధికారులు.. అధికారిక వాహనాలను ఎన్నికల్లో డబ్బులు తరలించేందుకు వినియోగించిన అప్పటి తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డిని ఇటీవల ఈ కేసులో 39వ నిందితుడిగా చేర్చింది. ఈ నేపథ్యంలో ఆయన్ను విచారణకు పిలువడం ప్రాధాన్యం సంతరించుకుంది.

మద్యం కేసులో సిట్ నోటీసుల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ కోసం మోహిత్‌రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో సోమవారం పిటిషన్ వేశారు. దీనిపై కౌంటర్ వేయాలని న్యాయాధికారి భాస్కరరావు సిట్‌ను ఆదేశించారు. విచారణను మంగళవారానికి వాయిదావేశారు.

# పెద్దిరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు



**న్యూఢిల్లీ, జూన్ 23)జూన్ 23ఆంధ్ర ప్రగతి ::** మాజీ మంత్రి, వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. బుగ్గమఠం భూముల వ్యవహారంలో ఆయనకు ఊరట లభించలేదు. హైకోర్టు డివిజన్ బెంచ్‌లో విచారణ పెండింగ్‌లో ఉండగా.. మెరిట్స్‌లోకి వెళ్లలేమని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. తిరుపతి నగరంలోని ఎమ్మార్ పల్లి పరిధి సర్వే నంబరు 261/1లో 1.50 ఎకరాలు, 261/2లో 2.38 ఎకరాలు (మొత్తం 3.88 ఎకరాలు) బుగ్గమఠానికి చెందిన భూములను పెద్దిరెడ్డి ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, వాటిని పది రోజుల్లో ఖాళీ చేయాలని పేర్కొంటూ మఠం ఈవో/దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఉత్తర్వులిచ్చారు. వీటిని సవాల్ చేస్తూ పెద్దిరెడ్డి హైకోర్టుకు వెళ్లగా.. ఆ 3.88 ఎకరాల ఆక్రమిత భూమిని ఖాళీ చేయాలని, అందులో నిర్మాణాలను తొలగించాలంటూ ఈవో/అసిస్టెంట్ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులపై అభ్యంతరముంటే దేవదాయ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాలని సింగిల్ జడ్జి బెంచ్ ఉత్తర్వులు ఇచ్చింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 24 జూన్ 2025

# బుమ్రాపై దినేశ్ కార్తిక్ ప్రశంసలు




ఇంగ్లాండ్‌తో టెస్ట్‌లో 5వికెట్లు తీసిన జస్ప్రీత్ బుమ్రాపై ప్రశంసల వర్షం కురిపించాడు టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్. కోహినూర్ వజ్రంలా బుమ్రా విలువైనవాడని కొనియాడాడు. ఫార్మాట్లకు అతీతంగా బుమ్రా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు, బౌలింగ్‌లో నిలకడపైనా ప్రశంసించాడు. అలాగే టెస్ట్ క్రికెట్‌లో 200 కంటే ఎక్కువ వికెట్లు తీసుకున్న బౌలర్లందరి కంటే బుమ్రా యావరేజ్ బాగుంటుందని కొనియాడాడు. ఓ క్రీడా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో దినేశ్ కార్తిక్ ఈ వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా కోహినూర్‌లా విలువైనవాడు. అన్ని ఫార్మాట్లలో అతడి ఇంపార్టెన్స్ ఏంటో జనాలు ఇప్పటికే గుర్తించారు. ఏ ఫార్మాట్ అయినా, ఏ బంతి అయినా అతడు తన సత్తా చాటుతాడు. అన్నింటి కంటే ముఖ్యంగా బుమ్రా ముందుగానే బ్యాటర్ మనసును చదివేస్తాడు. తర్వాత ఏ షాట్ ఆడబోతున్నాడో ఊహించి అందుకు అనుగుణంగా తన బంతులను సంధిస్తాడు. టెస్ట్ క్రికెట్‌లో 200కు పైగా వికెట్లు తీసుకున్న బౌలర్లలందరి కన్నా బుమ్రాకే మంచి సగటు ఉంది. అతడు ఎంత ప్రత్యేకమో ఇదే మనకు చెబుతుందన్నారు. అంతకుముందు బుమ్రా అద్భుత ప్రదర్శనలతో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌట్ అయింది. బుమ్రా 82 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీశాడు. టెస్ట్ క్రికెట్‌లో అతడికిది 14వ, విదేశాల్లో 12వ అయిదో వికెట్ ప్రదర్శన. ఫలితంగా లీడ్‌లోకి వెళ్లకుండా ఇంగ్లాండ్‌ను ఆలౌట్ చేయడంలోనూ బుమ్రా కీలకపాత్ర పోషించాడు. బౌలింగ్‌లో అతడి టెస్ట్ సగటు 19.3 కాగా, ఈ ఫార్మాట్ చరిత్రలో 200 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన 86 మంది బౌలర్లలో ఇదే అత్యుత్తమం. మరోవైపు తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ ఠాకూర్ కేవలం ఆరు ఓవర్లు మాత్రమే బౌలింగ్ వేయడంపైనా దినేశ్ కార్తీక్ మాట్లాడాడు. జట్టులోకి తీసుకున్నప్పుడు ఠాకూర్‌కు మరిన్ని ఓవర్లు బౌలింగ్ వేసే ఛాన్స్ ఇవ్వాల్సిందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్‌కు సూచించాడు. శార్దూల్ బౌలింగ్ మీద నమ్మకం లేనప్పుడు అతణ్ని జట్టులోకి తీసుకోవడం అర్థరహితమని దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. అయితే, ఇప్పటి వరకు ఈ మ్యాచ్‌లో శార్దూల్ అటు బ్యాట్‌తో కానీ, ఇటు బాల్‌తో కానీ రాణించలేకపోయాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో అతడు 8 బంతులు ఎదుర్కొని కేవలం 1 పరుగు మాత్రమే చేయగా, ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 6 ఓవర్లు బౌలింగ్ వేసి 38 పరుగులు ఇచ్చాడు.

# నేను నమ్మిన విధంగానే ఆడతాను

- దేవుడు రాసినంతకాలం ఆట కొనసాగిస్తాను
- భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా



ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసిన భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక కామెంట్స్ చేశారు. గాయాల నుంచి కొలుకొని తిరిగి వచ్చిన తరువాత తనపై విమర్శలు చేసిన వారిపై ఘాటుగా స్పందించాడు. విమర్శలను తాను పట్టించుకోనని, దేవుడు రాసినంతకాలం క్రికెట్ ఆడతానని చెప్పాడు. పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బూమ్రా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'వాళు (విమర్శకులు) నా గురించి ఏం అంటారు, ఏం రాస్తారు అనే దానిపై నేను దృష్టి పెట్టను. నా లక్ష్యం ముఖ్యం. వాళ్లు నా పేరుని ఉపయోగించి హెడ్ లైన్స్ వేస్తారనే విషయం నాకు తెలుసు. కానీ అవి నా మైండ్‌లోకి రాకుండా చూసుకుంటాను. నాకు అలాంటి ఒత్తిళ్లు అవసరం లేదు. ప్రతిరోజూ నిద్రకు వెళ్లేముందు నేను నన్ను నేను ఓసారి ప్రశ్నించుకుంటాను. నేను నా వంద శాతం కష్టపడ్డానా అన్న ప్రశ్నకు అవునని సమాధానం వస్తే చాలు. నిశ్శబ్దంగా నిద్రపోతాను. ఇతరులు ఎలా ఆడమంటారో కాదు, నేను నమ్మిన విధంగానే ఆడతాను. నా ప్రిపరేషన్, నా ఆలోచనలు ఎప్పుడూ భారత్ కోసం ఆడాలనే తపనతోనే ఉంటాయి' అని బూమ్రా తెలిపారు. "గాయం అయిన ప్రతిసారి, 'ఇంకా బుమ్రా ఆడడు', 'ఇంకా ఆటకి దూరం' అంటూ ఊహాగానాలు వచ్చాయి. అయినా గడిచిన దశాబ్దంగా నేను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతూనే ఉన్నాను. 'ఇప్పుడు కూడా బుమ్రా రిటైర్ అవుతాడు' అని ఇంకా కొంతమంది అంటున్నారు. ఎదురు చూస్తూ ఉండండి. నేను నా పని చేస్తూనే ఉంటాను. దేవుడు రాసినంతకాలం ఆట కొనసాగిస్తాను," అని బుమ్రా స్పష్టం చేశాడు. లీడ్స్‌లో ఐదు వికెట్లను సాధించడం ద్వారా బుమ్రా రత దిగ్గజం కపిల్ దేవ్ సరసన చేరాడు. విదేశీ గడ్డపై ఆయన 12వ సారి 5వికెట్లు పడగొట్టడం ద్వారా ఈ ఘనత సాధించారు. అంతేకాకుండా సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో 150 టెస్టు వికెట్లు తీసిన మొదటి ఆసియా బౌలర్‌గా బుమ్రా రికార్డు సృష్టించాడు. ఇదిలా ఉండగా, లీడ్స్ లో మూడో రోజు భారత జట్టు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 90/2 వద్ద నిలిచింది. కేఎల్ రాహుల్ (47ి) అజేయంగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ (6ి) అతనితో పాటు క్రీజులో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 471 పరుగులు చేయగా, ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.

# రికార్డుల మోత మోగిస్తున్న పంత్



భారత జట్టు వైస్ కెప్టెన్, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో మరో రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతున్న మొదటి టెస్ట్ మూడవ రోజున, పంత్ ఓలీ పోప్ క్యాచ్ పట్టుకున్న వెంటనే ఒక ప్రత్యేక క్లబ్‌లో చేరాడు. పోప్ క్యాచ్ పట్టుకున్న వెంటనే పంత్ తన టెస్ట్ కెరీర్‌లో 150వ క్యాచ్ పూర్తి చేశాడు. ఇప్పుడు రిషబ్ పంత్ భారతదేశం తరపున టెస్ట్ క్రికెట్‌లో 150 క్యాచ్‌లు పూర్తి చేసిన మూడో వికెట్ కీపర్ అయ్యాడు. అతని కంటే ముందు, మాజీ దిగ్గజ ఆటగాడు %మీా% ధోని, సయ్యద్ కిర్మాణి ఈ ఘనత సాధించారు. ఈ క్యాచ్‌తో, పంత్ భారతదేశం తరపున వికెట్ కీపర్‌గా మొత్తం 151 క్యాచ్‌లు, 15 స్టంపింగ్‌లతో సహా 166 మంది బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. మూడో రోజున ఇంగ్లాండ్ జట్టు తమ ఇన్నింగ్స్‌ను 209/3 తొ మొదలు పెట్టింది. ఇంగ్లీష్ జట్టు తరపున, వారి బ్యాట్స్‌మన్ ఓలీ పోప్, హ్యారీ బ్రూక్ క్రీజులో ఉంటూ భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ ఓలీ పోప్‌కు ఆఫ్ స్టంప్ వెలుపల వైడ్ బంతిని విసిరిన వెంటనే, పోప్ దానిపై కట్ షాట్ ఆడాడు. అంతే బంతి ఓలీ బ్యాట్ అంచున తగిలి నేరుగా రిషబ్ పంత్ చేతుల్లోకి వెళ్లింది. పోప్ 137 బంతుల్లో 14 ఫోర్ల సహాయంతో 106 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ వికెట్‌తో, రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో 150 క్యాచ్‌లు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన భారతదేశం తరపున మూడో వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ బ్యాట్‌తో కూడా అద్భుత ప్రదర్శన చేశాడు. అతను కేవలం 178 బంతుల్లో 134 పరుగులు చేశాడు, ఇందులో 12 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో ఏడో సెంచరీ. పంత్ ఇప్పుడు భారతదేశం తరపున టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్ కూడా అయ్యాడు. పంత్ తన ఇన్నింగ్స్‌లో మరో రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ అద్భుతమైన సెంచరీ కారణంగా, పంత్ టెస్ట్ క్రికెట్‌లో ఆసియాలో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన వికెట్ కీపర్‌గా నిలిచాడు. రిషబ్ పంత్ కేవలం 40 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి ఈ ఘనత సాధించాడు. 3వ రోజు వర్షం కారణంగా ఆటకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆట త్వరగా ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 90 పరుగులు చేసి, ఇంగ్లాండ్‌పై 96 పరుగుల ఆధిక్యంలో ఉంది. కెఎల్ రాహుల్ 47 పరుగులతో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 6 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి ఇండియాకు బ్యాటింగ్ అవకాశాన్ని ఇచ్చింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగుల స్కోరు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్ సెంచరీలు చేశారు. దీనికి సమాధానంగా, ఇంగ్లాండ్ జట్టు 465 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఓల్లీ పోప్ అద్భుతమైన సెంచరీ సాధించగా, హ్యారీ బ్రూక్ 99 పరుగులు చేశాడు. భారత జట్టు బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మరోసారి 5 వికెట్లు పడగొట్టాడు. ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు పడగొట్టగా, మొహమ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో 6 పరుగుల ఆధిక్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్, యశస్వి జైస్వాల్‌ను కేవలం 4 పరుగులకే బ్రైడాన్ కార్సే చేతిలో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్ రెండో వికెట్‌కు 66 పరుగులు జోడించి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. బెన్ స్టోక్స్ సుదర్శన్‌ను 30 పరుగుల వద్ద అవుట్ చేయడంతో ఈ భాగస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేశాడు. అర్ధ సెంచరీకి చేరువలో ఉన్న కెఎల్ రాహుల్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 4వ రోజు ఆధిక్యాన్ని నిర్మించాలని చూస్తున్నాడు.

# కేఎల్ రాహుల్‌కు గాయం!



కేఎల్ రాహుల్‌కు బంతి తాకరాని చోట తాకింది. ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా రెండో ఇన్నింగ్స్ సందర్భంగా నాలుగో రోజు ఆటలో ఈ ఘటన చోటు చేసుకుంది. సరిగ్గా లంచ్ బ్రేక్‌కు ముందు బెన్ స్టోక్స్ వేసిన బంతి అతని జననాంగానికి బలంగా తాకింది. దాంతో రాహుల్ నొప్పితో విలవిలలాడాడు. క్రీజు నుంచి పక్కకు జరిగి సర్కస్ ఫీట్లు వేసాడు. స్టోక్స్ వేసిన 47వ ఓవర్ ఐదో బంతి.. చాతి హైట్‌లో దూసుకొచ్చింది. బంతి వేగంగా రావడంతో రాహుల్ డిఫెన్స్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ బ్యాట్ ఎడ్జ్ తీసుకున్న బంతి.. అతని జననాంగానికి బలంగా తాకింది. మరో బాల్ మాత్రమే మిగిలి ఉండటంతో ఫిజియోలను పిలిపించుకోకుండా బలవంతంగా నొప్పితోనే ఆఖరి బంతి ఆడాడు. ఓవర్ ముగిసిన వెంటనే మోకాళ్లపై కూర్చొని నొప్పితో తల్లడిల్లాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. తొలి సెషన్ చివర్ ఓవర్‌ను బషీర్ వేయగా.. రాహుల్‌కు స్ట్రైక్ ఇవ్వకుండా పంత్ ఆడేసాడు. దాంతో భారత్ 153/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. 90/2 ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(8) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఓవర్‌నైట్ స్కోర్‌కు అతను రెండు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పంత్‌తో కలిసి రాహుల్ ఆచితూచి ఆడాడు. ఓవర్‌కాస్ట్ కండిషన్స్ ఉండటం.. ఇంగ్లండ్ బౌలర్లు కట్టుదిట్టంగా వేయడంతో రాహుల్-పంత్ డిఫెన్స్‌కే పరిమితమయ్యారు. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తొలి సెషన్‌లో 24.1 ఓవర్లు ఆడిన భారత్ ఓ వికెట్ కోల్పోయి..63 పరుగులు మాత్రమే చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది.

# 96 పరుగుల లీడ్‌లో టీమిండియా

- ఉత్కంఠ భరితంగా సాగుతోన్న తొలి టెస్టు

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఆదివారం మూడోరోజు ఆటముగిసేసరికి ఇండియా 23.5 ఓవర్లలో 2 వికెట్లకు 90 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకని ప్రస్తుతం 96 పరుగుల లీడ్ లో ఉంది. ప్రస్తుతం క్రీజులో ఓపెనర్ కేఎల్ రాహుల్ (75 బంతుల్లో 47 బ్యాటింగ్, 7 ఫోర్లు), కెప్టెన్ శుభమాన్ గిల్ (6 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 471 పరుగులు సాధించగా, ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌటౌంది.. దీంతో ఆరు పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. మ్యాచ్ కు మరో రెండు రోజులు ఉండటంతో దాదాపు ఫలితం వచ్చే అవకాశముంది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత్ కు షాక్ తగిలింది. సెంచరీతో సూపర్ ఫామ్ లో ఉన్న యశస్వి జైస్వాల్ (4) త్వరగా ఔట్ కావడంతో నాలుగో ఓవర్ ఫస్ట్ బాల్ కే భారత్ తొలి వికెట్ కోల్పోయింది. ఈ క్రమంలో రాహుల్, సాయి సుదర్శన్ (30) సూపర్బ్ గా ఆడారు. వీరిద్దరూ ఇంగ్లీష్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. నిజానికి తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే లెగ్ సైడ్ ట్రాప్ పెట్టి, సుదర్శన్ ను ఔట్ చేయాలని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రయత్నించినా కాసేపు దాన్ని నిర్వీర్యం చేశాడు. అలాగే రాహుల్-సుదర్శన్ జోడీ వేగంగా పరుగులు సాధిస్తూ రెండో వికెట్ కు 66 పరుగులు జోడించారు. అయితే ఎట్టకేలకు వ్యూహం మార్చి, లెగ్ సైడ్ పై బంతిని వేసి, సుదర్శన్ ను స్టోక్స్ ఔట్ చేశాడు. మంచి ఆటతీరుతో ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఫిఫ్టీని మిస్ చేసుకున్న రాహుల్.. సెకండ్ ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ కు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడాడు. తనను ఇంగ్లీష్ బౌలర్లు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేకపోయారు. ఏడు చూడచక్కని, సొగసరి బౌండరీలు బాది తన క్లాస్ ని చూపించాడు. సుదర్శన్ ఔటయ్యాక కెప్టెన్ గిల్ క్రీజులోకి వచ్చి, తొలి బంతినే బౌండరీకి తరలించాడు. వీరిద్దరూ కాసేపు ఆడిన తర్వాత వర్షం పడటంతో మ్యాచ్ ను నిర్ణీత సమయానికి ముందే ముగించారు. అంతకుముందు స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా సత్తా చాటడంతో ఓవర్ నైట్ స్కోరు 209/3 తో మూడోరోజు ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌటైంది. మూడో రోజు హేరీ బ్రూక్ (99) వేగంగా ఆడి, త్రుటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో ప్రసిధ్ కృష్ణకి 3, మహ్మద్ సిరాజ్ కు రెండు వికెట్లు దక్కాయి.




# పంత్ దూకుడుకు రాహుల్ బ్రేక్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్లు కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. టీమిండియా రెండో ఇన్నింగ్స్ సందర్భంగా నాలుగో రోజు ఆట ఫస్ట్ సెషన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. పిచ్ కండిషన్స్ బ్యాటింగ్‌కు ప్రతికూలంగా మారడంతో పంత్ దూకుడుగా ఆడకుండా రాహుల్ అడ్డుకున్నాడు. పదే పదే ఓపికగా ఆడాలని చెప్పాడు. ఈ క్రమంలో వీరి సంభాషణ స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యింది. భారీ షాట్‌కు ప్రయత్నించిన రిషభ్ పంత్‌ను ఉద్దేశించి రాహుల్ కీలక సలహా ఇచ్చాడు. బంతి చూసి ఆడాలని చెప్పాడు. దానికి పంత్ కూడా తనదైన శైలిలో బదులిచ్చాడు. గుడ్డిగా ఆడటం లేదని బంతిని చూసే ఆడుతున్నానని హిందీలో చెప్పాడు. 'ఇది గుడ్డిగా ఆడిన షాట్ కాదు. బంతిని చూసే ఆడాను'అని పంత్ తెలిపాడు. బ్రైడన్ కార్స్ వేసిన 33వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 90/2 ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(8) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఓవర్‌నైట్ స్కోర్‌కు అతను రెండు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పంత్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతో ఈ జోడీ ఓపికగా ఆడింది. ఈ క్రమంలో రాహుల్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో భారత్ 153/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో పంత్ దూకుడుగా ఆడగా.. రాహుల్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. 83 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదిన పంత్ అనంతరం భారీ సిక్సర్లతు బాదాడు. మరోవైపు బషీర్ బౌలింగ్‌లో క్విక్ డబుల్ తీసి రాహుల్ 202 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు పంత్(90 బ్యాటింగ్) కూడా సెంచరీకి చేరువయ్యాడు. 63 ఓవర్లు ముగిసే సరికి భారత్ 243/3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది.

# అందాల ఇస్మార్ట్ బటర్‌ఫ్లై



ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ నభా నటేష్ ఈ మధ్య కాలంలో కాస్త స్లో అయింది. గత ఏడాది 'డార్లింగ్' అనే వెబ్ మూవీతో వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. ప్రస్తుతానికి ఈమె పెద్దగా సినిమాలు ఏమీ చేయడం లేదు. ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పటికి కన్ఫర్మ్ అయ్యేది క్లారిటీ లేదు. వచ్చే ఏడాదిలో ఈ అమ్మడు తన సినిమాలతో వస్తానంటూ ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో ధీమాగా చెప్పుకొచ్చింది. నభా నటేష్ సినిమా ఆఫర్ల సంగతి పక్కన పెడితే రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.ఇంత అందమైన నభా నటేష్‌కి ఆఫర్లు రావడం లేదు పాపం అంటూ నెటిజన్స్ ఎప్పుడూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి తన ఫాలోవర్స్‌తో పాటు అంతా కూడా అబ్బ నభా అంటూ చూపు తిప్పుకోనివ్వకుండా చూసే విధంగా అందమైన ఫోటో షూట్‌ను షేర్ చేసింది. బ్లూ నెట్టెడ్ డ్రెస్‌లో కనిపించిన ఈ అమ్మడు కవ్విస్తోంది. క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడు మళ్లీ మళ్లీ తిరిగి చూసే విధంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాదారణంగానే నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా నభా కనిపిస్తుంది అంటూ అభిమానులతో పాటు అంతా కామెంట్స్ చేస్తున్నారు.సింపుల్ మేకోవర్‌తో, సింపుల్ ఔట్ ఫిట్‌లో నభా నటేష్ ఆకట్టుకుంది. సింప్లీ సూపర్ అనే విధంగా ఉన్న నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కరోనా ముందు వరకు ఈ అమ్మడు వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఇండస్ట్రీలో ఈ అమ్మడు బిజీ అవుతుందని అంతా భావించారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఈ అమ్మడికి కరోనా కారణంగా ఆఫర్లు దక్కలేదు. ఏడాది పాటు పెద్దగా సినిమాలు చేయక పోవడం వల్ల ఆఫర్లు తగ్గాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా మళ్లీ సినిమా ఇండస్ట్రీలో బిజీ కావాలని ప్రయత్నాలు చేస్తుంది. అది ఎంతవరకు సాధ్యం అనేది చూడాలి.కర్ణాటకలోని ఉడిపిలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఈ అమ్మడు జాతీయ అవార్డ్ గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించింది. అంతే కాకుండా మోడలింగ్ తోనూ ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకుంది. కాలేజ్ రోజుల్లోనే భరతనాట్యం శిక్షణ పొందడం వల్ల ఈ అమ్మడికి డాన్స్‌లో మంచి ప్రావిణ్యం దక్కింది. ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే నభా నటేష్ అద్భుతమైన డాన్సర్‌గా గుర్తింపు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కొత్త సినిమాల కోసం వెయిట్ చేస్తుంది. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఒక సినిమా అయినా కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# డ్రగ్స్ కేసులో హీరో శ్రీరామ్ అరెస్ట్



కోలీవుడ్ హీరో శ్రీరామ్ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట్ కావడం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడైన ఆయనను చెన్నై పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఏడీఎంకే మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ అరెస్ట్ జరిగింది.

వివరాల్లోకి వెళితే, చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా నటుడు శ్రీరామ్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆయనను రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ శ్రీరామ్ రక్త నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి సుమారు రెండు గంటల పాటు అధికారులు ఆయన్ను విచారించారు. ఈ డ్రగ్స్ కేసులో ఇప్పటికే అన్నాడీఎంకే మాజీ నేత ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని విచారించినప్పుడు లభించిన సమాచారం ఆధారంగా నటుడు శ్రీరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. తిరుపతికి చెందిన శ్రీకాంత్, సినిమాల్లో అవకాశాల కోసం చిన్న వయసులోనే చెన్నైకి వెళ్లారు. అక్కడ తన పేరును శ్రీరామ్‌గా మార్చుకుని, తొలుత చిన్న పాత్రలు పోషించారు. 'రోజా పూలు' సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'ఒకరికి ఒకరు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. ఇటీవలే 'హరికథ' అనే వెబ్ సిరీస్‌లో కూడా శ్రీరామ్ కనిపించారు. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో, విజయ్ హీరోగా వచ్చిన 'స్నేహితులు' చిత్రంలో జీవాతో కలిసి శ్రీరామ్ కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం శ్రీరామ్ అరెస్ట్ వార్త చెన్నై సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## మహేశ్ బాబు మనసు దోచిన 'సితారే జమీన్ పర్'




బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' పై సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమాను వీక్షించిన ఆయన, తన అనుభూతిని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ చిత్రం ప్రతి ఒక్కరినీ నవ్విస్తుందని, కంటతడి పెట్టిస్తుందని, అదే సమయంలో చప్పట్లు కొట్టేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు.మహేశ్ బాబు తన పోస్ట్‌లో.. "'సితారే జమీన్ పర్' ఒక అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ గత చిత్రాల మాదిరిగానే ఇది కూడా ఒక క్లాసిక్. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు" అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఆయన మాటలు సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.'సితారే జమీన్ పర్' చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇది 'తారే జమీన్ పర్' చిత్రానికి సీక్వెల్‌గా ప్రచారం పొందింది. మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్న కొందరికి ఒక కోచ్ బాస్కెట్‌బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దే ఇతివృత్తంతో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఇందులో ఆమిర్ ఖాన్ కోచ్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను మెప్పిస్తున్నారు.




# రకుల్ సమ్మోహన రూపానికి ఫిదా

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత బాలీవుడ్ సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ముంబై చిత్రసీమలోను రకుల్ ఫ్యాషనిస్టా వైబ్స్ కి ఫిదా అవ్వని వారు లేరు. అక్కడ నటుడు, ప్రముఖ నిర్మాత జాకీ భగ్నానీ ఈ బ్యూటీతో నిండా ప్రేమలో మునిగిన సంగతి తెలిసిందే. రకుల్-భగ్నానీ జంట వివాహం అనంతర జీవనశైలి గురించి ఎక్కువగా చర్చ సాగుతోంది. ఈ జంట చాలా కోణాల్లో ఆదర్శ జంట. ప్రధాని నరేంద్ర మోదీ ఫిట్ ఇండియా ఉద్యమంలో గౌరవనీయ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. యోగా డే ఉత్సవాల నుంచి భర్త జాకీ భగ్నానీతో రకుల్ యోగా ఫీట్స్ కి సంబంధించిన ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. రకుల్ నిరంతర ఫోటోషూట్లు ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. % తాజాగా హిందూస్తాన్ టైమ్స్ కోసం స్పెషల్ ఫోటోషూట్ లో పాల్గొంది రకుల్. ఇది ఫ్యాషనిస్టా రకుల్ లో కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. రకుల్ ఫోటోషూట్లలో వన్ ఆఫ్ ది బెస్ట్ అని పొగిడేస్తే తప్పు లేదు. రకుల్ ముగ్ధ మనోహర రూపాన్ని ఫోటోగ్రాఫర్ క్యాప్చుర్ చేసిన తీరు ఎంతగానో ఆకట్టుకుంటోంది. రకుల్ పూసలతో రూపొందించిన డిజైనర్ టాప్ ధరించి అందంగా కనిపించింది. ఆ మెడలో అలంకరించిన డిజైనర్ ఆభరణం, చెవులకు డిజైనర్ లోలాకుల కాంబినేషన్ ఎంతగానో ఆకర్షిస్తోంది. అలాగే డిజైనర్ బ్రీడ్స్ బ్లౌజ్ కి తగ్గట్టే పొడవాటి లెహంగాను రకుల్ ధరించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే రకుల్ చివరిగా భారతీయుడు 2 (ఇండియన్ 2)లో కనిపించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయిన సంగతి తెలిసిందే. తదుపరి భారతీయుడు 3లో నటించాల్సి ఉంది.. కానీ దీనికి సంబంధించిన అప్ డేట్ లేదు. అలాగే అజయ్ దేవగన్ సరసన దేదే ప్యార్ దే 2లోను రకుల్ నటిస్తోంది.

# 'పెద్ది' కోసం చరణ్ మరో సాహసం..

## ఉత్కంఠ రేపుతున్న రాత్రివేళ పోరాట దృశ్యాలు!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజాగా, ఈ చిత్ర యూనిట్ ఓ కీలకమైన, ఉత్కంఠభరితమైన నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు సమాచారం.ఈ యాక్షన్ ఘట్టాన్ని సహజమైన లైటింగ్‌కు పేరుపొందిన సినిమాటోగ్రాఫర్ రత్నవేలు తన కెమెరాలో బంధించారు. ఈ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను 'గ్రిట్టీ విజువల్స్‌తో కూడిన అద్భుతమైన ఘట్టం'గా చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు. నటుడిగా రామ్ చరణ్ అంకితభావాన్ని, నటనను ప్రశంసిస్తూ, ఆయన సెట్స్‌లో 'నిప్పులు చెరుగుతున్నారని' రత్నవేలు పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా కోసం భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా ఒక భారీ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో ఈ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ ట్రైన్ ఎపిసోడ్ కోసం ప్రఖ్యాత ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అత్యంత శ్రద్ధతో సెట్‌ను రూపొందించారని, ఇది భారతీయ సినిమా యాక్షన్ ప్రమాణాలను మరో స్థాయికి తీసుకెళుతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. జూన్ 19 వరకు చిత్రీకరించిన ఈ సన్నివేశాల్లో రామ్ చరణ్ పలు సాహసోపేతమైన, ప్రమాదకరమైన స్టంట్స్ చేశారని తెలిసింది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాలకు 'పుష్ప 2' ఫేమ్, అలాగే క్రికెట్ షాట్‌తో పేరుగాంచిన నబకాంత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.దర్శకుడు బుచ్చిబాబు సానా సృష్టిస్తున్న ఈ భారీ ప్రపంచంలో రామ్ చరణ్ పూర్తిగా లీనమై, పాత్రకు ప్రాణం పోయడానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నారని సమాచారం.

# పేరు మార్చకపోతే స్క్రీనింగ్ కుదరదు..

## అనుపమ, సురేశ్ గోపి సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ నిరాకరణ




నటి అనుపమ పరమేశ్వరన్ తాజాగా కష్టాల్లో పడింది. ఆమె నటించిన మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ఈ సినిమాలో కేంద్ర మంత్రి, నటుడు సురేశ్ గోపి కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా జూన్ 27న విడుదలకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా విడుదలకు తాజాగా సెన్సార్ బోర్డు అడ్డుకట్ట వేసింది. ఈ సినిమాకు సర్టిఫికేట్ ఇచ్చేందుకు నిరాకరించింది. జానకి అనే మహిళ కోర్టులో చేసే న్యాయపోరాటం గురించి ఈ సినిమాను తెరకెక్కించారు. జానకి పాత్రలో అనుపమనటిస్తుంది. ప్రవీణ్ నారాయణ్ ఈ సినిమాకు దర్శకుడు.అయితే సీతా దేవికి మరో పేరే జానకి. దీంతో దాడికి గురైన మహిళకు ఆ పేరు పెట్టడాన్ని సెన్సార్ బోర్డు తప్పుబట్టింది. వెంటనే టైటిల్, పాత్ర పేరును మార్చాలని చిత్ర యూనిట్‌కి సూచించింది. లేదంటే స్క్రీనింగ్‌కు అనుమతి ఇవ్వమని తేల్చి చెప్పేసింది. ఇక ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ దర్శకుడు ఉన్ని కృష్ణన్ ఈ వివాదం గురించి మాట్లాడుతూ.. జానకి అనే పేరును ఉపయోగించరాదని సెన్సార్ బోర్డు చిత్ర యూనిట్‌కి స్పష్టంగా తెలియజేసినట్లు చెప్పారు. మరో నిర్మాత కూడా తన సినిమా విషయంలో ఇలాంటి సమస్యే ఎదురుకున్నానని.. అప్పుడు జానకి అనే పేరును 'జయంతి' అనే మార్చామని తెలిపారు. మరి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్ర యూనిట్ ఏం చేస్తుందో వేచి చూడాల్సిందే.